# త్వరలో వినుకొండ,సత్తెనపల్లి, మంగళగిరి పట్టణాలకు బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం

గుంటూరు,నవంబరు 17 ప్రభాతవార్త: బిఎస్‌ఎన్‌ఎల్ బ్రాడ్ బ్యాండ్ సదుపాయాన్ని జిల్లాలోని పట్టణాలకు దశలవారీగా విస్తరించేందుకు చర్యలుచేపట్టింది. ప్రస్తుతం గుంటూరు,తెనాలి పట్టణాల్లో ఈసదుపాయం ఉంది. శని వారం నుంచి చిలకలూరిపేటకుఈ సదుపాయంవిస్తరించారు.



బిఎస్‌ఎన్‌ఎల్ డిజిఎం రావు

వచ్చేమార్చినెలాఖరులోగా మంగళగి రి,వినుకొండ, సత్తెనపల్లి, బాపట్ల పట్టణాలకు విస్తరించాలని అధికారు లు నిర్ణయించారు. ఇందుకు అన్ని చర్యలు చేపట్టినట్టు బిఎస్‌ఎన్‌ఎల్ జిల్లా డిప్యూటీజనరల్ మేనేజర్ ఎం.ఎల్.ఎన్.రావు ప్రభాతవార్తతో చెప్పారు. ప్రస్తుతం జిల్లాలోని బి ఎస్‌ఎన్‌ఎల్‌కు 3వేల500బ్రాడ్‌బ్యాం డ్ కనెక్షన్‌లు ఉన్నాయి. వచ్చే మా ర్చినెలాఖరులోగా 8500కనెక్షన్లు ఇ చ్చేందుకు బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులు కృషిచేస్తున్నారు. హైస్పీ డ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండటం వలనే బిఎస్‌ఎన్‌ఎల్ బ్రాడ్ బ్యాండ్ తీసుకునేందుకు వినియోగదారులు ఆసక్తి చూపిస్తు న్నారు. ల్యాండ్ కనెక్షన్ ద్వారా బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం ల భించటంతో గతంలో బిఎస్‌ఎన్‌ఎల్‌కు దూరమైన అనేక మంది దగ్గరఅవుతున్నారు.బిఎస్‌ఎన్‌ఎల్ అందచేయనున్న బి.ఫోన్‌ఇను స్ట్రుమెంట్లలో టెలిఫోన్‌బుక్, డయల్ చేసిననెంబర్ రికార్డింగ్ సదుపాయం, వచ్చిన ఫోన్ నెంబర్ నోట్ అయ్యేసదుపాయం, ఏ కాల్ ఎంత సేపు మాట్లాడింది రికార్డు అయ్యే సదుపాయం ఉంటుందని అధికార వర్గాల సమాచారం.



విరాళం అందజేస్తున్న ఆర్.కె, ఎంపిపి

## వెంకటక్రిష్ణాపురం అభివృద్ధికి ఆర్‌కె రూ.లక్ష విరాళం

పెదకాకాని,నవంబరు17ప్రభాతవార్త: మండల పరిధిలోని వెంక ట కృష్ణాపురం గ్రామ అభివృద్ధికి పెదకాకాని మాజీ సర్పంచ్ ఆళ్ళ దశరథరామిరెడ్డి కుమారుడు అళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్‌కె) లక్ష రూపాయల విరాళం తన వంతు సహాయంగా శనివారం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆగ్రా మ కాంగ్రెస్ నాయకులకు ఆ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఆర్‌కె మాట్లాడుతూ అందరు కలసి గ్రామాభివృద్ధికి సహకరించుకోవాలన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఎంతో కాలంగా మౌళిక వసతులకు నోచుకోకుండా ఉన్న వెంకటకృష్ణాపురం గ్రామాభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఎంపిపి దోసపాటి నాగే శ్వరావు మాట్లాడుతూ ఆర్‌కె ఇచ్చిన నిధులతోపాటు మండల పరిషత్ నుండి మరికొన్ని నిదులు కేటాయిస్తామన్నారు. ఎం తో కాలంగా అపరిష్కృతంగా ఉన్న పనులన్నీ ఒక్కొక్కటిగా చేసేందుకు కృషి చేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. వెంకటకృష్ణాపురం గ్రామ సర్పంచ్ దానబోయిన సాంబయ్య ఎంపిటిసి సభ్యులు నర్లగుర్ల గోవిందమ్మలు మాట్లాడుతూ త మగ్రామ అభివృద్ధికి సహకరించిన ఆర్‌కెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కా జ అంకమ్మరావు డిసిసి కార్యదర్శి గోళ్ళ రత్నరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు సుబ్బారావు మండల ఎంపిటిసి సభ్యులు సంఘం అధ్యక్షులు గుండాల ప్రసాద్, ఎంపిటిసి స భ్యుడు షేక్ నజీర్, యువజన కాంగ్రెస్ నాయకులు పొం దుగుల జోసఫ్,గోళ్ళశ్యామ్ ముఖర్జీబాబు, వెంకటకృష్ణాపురం కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి వెంకటేశ్వర్లు,తోటకూర వెంకటే శ్వరారవు, పెదవళ్ళి పెదవెంకయ్య, కంచర్ల కోటేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.

# నూతన జీవితాన్ని ఆరంభించండి

## 'గ్లోబల్', 'వార్త' వైద్యశిబిరంలో ఖైదీలకు ఎస్పీ లడ్హా సూచన

గుంటూరు, నవంబరు 17 ప్రభాత వార్త: కక్షలు, కార్పణ్యాలు, స్వల్ప ఉద్రేకా లతో జైలుకు వస్తున్న వారు ఈ అనుభ వంతో తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని నూతన జీవితాన్ని ప్రారం భించాలని జిల్లా ఎస్పీ మహేష్‌చంద్ర ల డ్హా ఖైదీలకు సూచించారు. గ్లోబల్ హె ల్పింగ్ హ్యాండ్స్ ఇన్, 'వార్త' సంయుక్త ఆ ధ్వర్యంలో శనివారం జిల్లా జైల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ లడ్హా మాట్లాడుతూ ఒక సారి జైలుకు వచ్చిన తరువాత తిరి గి సమాజంలో ఎలా జీవించాలి, ఏమి చేయాలన్న ఆలోచనలతో కొత్త జీవితాన్ని



హాజరైన ఖైదీలు

ప్రారంభిస్తే జీవితం సుఖవంతంగా గడిచి పోతుందన్నారు. ధ్యాన, యోగ సాధన ద్వారా ప్రశాంత జీవితం గడపాలని లడ్హా ఖైదీలకు సూచించారు. సమాజానికి ప్ర తి వ్యక్తి తనవంతు బాధ్యతగా కొన్ని మంచిపనులు చేయాలన్నారు. జైలును పరిశుభ్రంగా ఉంచడంలో జైలు అధికారు లు, సిబ్బంది, ఖైదీలు తీసుకున్న శ్రద్ధను ఆయన ప్రశంసించారు. న్యూజిలెండ్ జై ళ్ళ కన్నా గుంటూరు జైలు ఎంతో మెరుగ్గా ఉంటుందని జిల్లా కలెక్టర్ మహ మ్మద్ ఆలీ రఫత్ ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేశారు. గ్లోబ్, 'వార్త' ఆధ్వర్యంలో ఖైదీలకు వైద్యసేవలందించడంతో పాటు, ఉచితంగా మందులు పంపిణీ చేయడాన్ని ఆయన అభినందించారు. ఖైదీలు జైల్లో ఉన్నపుడువైద్యసేవలు ఉపయోగించుకోవ డంతో పాటు, బయటకు పోయిన తరు వాత కూడా గ్లోబల్ సంస్థ సేవలందిస్తుం డడంతో వాటిని వినియోగించుకోవాల న్నారు.ఖైదీలు ఆరో గ్యంగా ఉన్నామన్న భావన కలగాలన్నారు.

### హెచ్‌ఐవి మరణశాసనం కాదు: జయప్రకాష్‌నారాయణ

ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్న ఎయిడ్స్, హెచ్‌ఐవి మరణశాసనం కాద ని, రోగం వచ్చిన తరువాత జీవితకాలా న్ని పెంచుకునే విధంగా ప్రయత్నం చే యాలని గ్లోబల్ హెల్పింగ్ హ్యాండ్స్ ఇన్ వ్యవస్థాపకులు, సిఇఓ డాక్టర్ జయప్రకా ష్‌నారాయణ పేర్కొన్నారు. ప్రజలను భ యకంపితులను చేస్తున్న డయాబెటీస్ భ విష్యత్‌లో మరింత ప్రమాదకరంగా మారనున్నదన్నారు. డయాబెటీస్ రోగు లకు గుండెజబ్బులు, ఇతర ఆరోగ్యస



జిల్లా జైల్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ మహేష్ లడ్హా, చిత్రంలో 'వార్త' గుంటూరు బ్రాంచిమేనేజర్ ఎం.రామకృష్ణ తదితరులు



శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ లడ్హా, చిత్రంలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ, తదితరులు.

మస్యలు తలెత్తుతుండడంతో ఆర్థికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. దేశంలో మహారాష్ట్ర, ఉత్తరప్రదే శ్‌రాష్ట్రాల కన్నా ఆంధ్రాలో ఎయిడ్స్, హె చ్‌వి రోగుల శాతం ఎక్కువగా ఉంద న్నారు. తెనాలి సమీపంలోని కఠేవరంలో 70 మంది హెచ్‌ఐవి సోకిన పిల్లలకు గ్లో బల్ ఆధ్వర్యంలో వైద్యచికిత్సలు అందిం చడంతోపాటు, మందులు అందజేస్తున్నా మన్నారు.

షుగర్, బిపి వంటి వ్యాధులు జైళ్ళ లో ఖైదీలతో సహజీవనం చేస్తాయన్నా రు. వచ్చే జనవరి నుంచి జిల్లాలోని మారుమూల గ్రామాలకు గ్లోబల్ ఉచిత వైద్యసేవలను విస్తరిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో గ్లోబల్ హెల్పింగ్ హ్యాం డ్స్ ఇన్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్



మహిళా ఖైదీలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కె.ఉదయ్‌కుమార్, వార్త గుంటూరు బ్రాంచి మేనేజర్ ఎం.రామకృష్ణ, బ్యూరో ఇన్‌ఛార్జి సిహెచ్‌వివి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య నిపుణులు ప్రసన్నకుమార్, జైనాషా, రమేష్, రవీంద్ర, వెంకటేష్, మురళికృష్ణ, సిబ్బంది సేవలందిం చారు. ఖైదీలకు వైద్యపరీక్షలు నిర్వహిం చి మందులు అందజేశారు.

# వర్సిటీలో పరిపాలనా భవనాన్ని ప్రారంభించిన మంత్రి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు17 ప్రభాతవార్త: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శ నివారం రెండుకోట్ల రెండులక్షలతో నిర్మించిన విద్యావిష యక పరిపాలనా భవనాన్ని రాష్ట్ర మౌలిక వసతులు, విమానయాన మంత్రి మోపిదేవి వెంకటరమణరావు ప్రారంభించారు. ఉదయం 11గంటలకు జరిగిన ఈ కార్యక్రమ అనంతరం విసి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లా డుతూ విద్యార్థుల భావితరానికి పునాదులు వేయాల్సి న బాధ్యత అధ్యాపకులపై ఉందని విద్యార్థులు క్రమశిక్ష ణతో ఉన్నత శిఖరాలు అధిరోహించి విశ్వవిద్యాలయా నికి పేరు తేవాలన్నారు. వర్సిటీకి సంబంధజంచి ప్రభు త్వం నుంచి సహాయ సహకారాలు ఎప్పుడు అందించు



పరిపాలనా భవనాన్ని ప్రారంభించిన మంత్రి మోపిదేవి,విసి

టకు సిద్ధంఘా ఉన్నామన్నారు. ఆధునిక భావాలతో అ భివృద్ధి పథంలో నడుస్తున్న విశ్వవిద్యాలయాన్ని ,న డిపిస్తున్న కులపతి బాలమోహన్‌దాస్,వర్సిటీ అభివృద్ధి కి బాటలు వేసిన మబాజీ కులపతి వేణుగోపాల్ రెడ్డి అ భినందనీయులన్నారు. వర్సిటీలో ఉన్న క్రీడావసతి వస తిగృహాన్ని దేశంలోని అన్నివర్శిటీలు మోడల్‌గా తీసుకు ని వారి వర్సిటీలో అభివృద్ధికి కృషి చేసుకోవాలన్నారు. నేను ఇదే విశ్వవిద్యాలయ సరిధిలో డిగ్రీ చేశానని అప్ప టితో పోల్చుకుంటే అభివృద్ధి అధికమైందన్నారు. కులప తి బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి క్రీడావసతి గృహం , విద్యార్థి భీమా, టెప్‌కేంద్రం, డైక్ మన్ ఆడిటోరియం వంటివి సూచకంగా కన్పిస్తున్నామ న్నారు.రెక్టార్ మాట్లాడుతూ గత రెండు నెలలనుంచి వ ర్సిటీలు పలు బిల్డింగ్‌లు ప్రారంభించామన్నారు. ప్రిన్సి పాల్ నిర్మలామేరి,ఓఎస్‌డి శామ్యూల్, రిజిస్ట్రార్ వియ న్నారావ్ పాలక మండలి సభ్యులు నరహరిశెట్టి శ్రీహరి, డిఎఆర్ సుబ్రహ్మణ్యంలు ప్రసంగించారు. వర్సిటీ అ ధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

### జర్నలిజానికి నూతన విభాగం

శనివారం ప్రారంభమైన అకడమిక్ బిల్డింగ్‌లో సౌకర్యాల లేమితో సతమత మౌతున్న జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ వి భాగాన్ని ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం పొలిటికల్ సైన్స్ విభాగంలో ఉన్న ఈ వి భాగం నూతన బిల్డింగ్‌లోకి రాగానే మల్టిమీడియా స్టూడియోను ఏర్పాటు చేయాల ని విభాగాధిపతి సుబ్రహ్మణ్యం తెలిపారు.

అందుకు కులపతి ఆమోదం లభించింది. అదేవి ధంగా ఎంయిడి విభాగం,మాథమాటిక్స్,స్టాటిస్టిక్స్ వి భాగాలు ఏర్పాటు చేయనున్నారు.



మంత్రిని సన్మానిస్తున్న విసి

## మంత్రికి వర్సిటీ ఉద్యోగుల వినతి

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు17 ప్ర భాతవార్త: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నాన్ టీ చింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు శనివారం వ ర్శిటీకొచ్చిన మంత్రి మోపిదేవి వెంకటరమణారావుకు వి నతి పత్రాలు అందిచారు. రాష్ట్రంలో పెద్దవర్శిటీ అయి న ఈ వర్సిటీలో పాలక మండలి సభ్యులలో ఒకరిని నా న్‌టీచింగ్‌నుంచి ఒక ప్రతినిధిని నియమించేలా చర్యలు తీసుకోవాలని, వర్సిటీకి అనుబంధంగా ఉన్న 420 కళా శాలల్లో,కళాశాలల పెరిగిన నిష్పత్తిలో నాన్‌టీచింగ్ సి బ్బందిని నియమించుకునేందుకు అనుమతి నిప్పించాల ని కోరారు. ఈ సందర్భంలో వికాస అధ్యక్షులు మహే శ్వరరావు, ఉపాధ్యక్షులు శరత్‌చంద్రబాబు, ఐఎన్‌టి యుసి తరపున అధ్యక్షులు వై.వెంకటప్పారెడ్డి, కోశాధికా రి జగదీశ్వరరావు, సభ్యులు శాంతిశ్రీ, కోదండపాణి త దితరులున్నారు.